SIMULTANEOU LY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

రాజా స్నో
అందమైన తేజస్సు నిచ్చును

ఆంధ్రపత్రిక

Regd No H 906 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO సంపుటం 58 సంచిక 50

కె. వోర్ గారి ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

విజయవాడ శుక్రవారం 20 5 1966 THE ANDHRA PATRIKA DAK **** 6 పుటలు : 10 పైసలు

పాకిస్తాన్ నాయకులతో ఏస్థాయిలోనైనా చర్చలకు సిద్ధమే

తాష్కెంట్ ఒప్పందం అమలుపట్ల భారత్ శ్రద్ధ: ప్రధానమంత్రి ప్రకటన

ప్రయోజనం ఉండేట్లయితే చైనాతో కూడా మంతనాలకు అభ్యంతరం లేదని వివరణ

న్యూఢిల్లీ మే 19

తాష్కెంట్ ఒప్పందాన్ని అమలు జరపడానికి ఇంకా గోనవలసి ఉన్న చర్యలపై ఏ స్థాయిలోనైనా పాకిస్తాని నాయకులతో చర్చలు జరపడానికి భారత్ సంసిద్ధంగా ఉన్నదని ప్రధాని ఇందిరాగాంధీ నేడిక్కడి పత్రికా ప్రకటించారు

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌తో "సమావేశానికి గల అవకాశాలు గురించి యోచిస్తున్నారా" అని నేడు పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ఒక విలేకరి ప్రశ్నించగా ప్రధానిపై విధంగా అన్నారు.

అట్టి సమావేశం జరిగితే, తాష్కెంట్ ఒప్పందం, దాని లక్ష్యాల అమలులో పురోగతి సాధించడమనేదే ప్రధానమని శ్రీమతి ఇందిరాగాంధి వివరించారు.

పాక్ అబ్దుల్లాను విడుదల చేసే విషయం ప్రభుత్వం యోచనలో ఉన్నదా అని ప్రశ్నించగా "పరిస్థితి దాదాపుగా పూర్వం వలెనే ఉన్నది. ఆయనను విడుదల చేయటం శాంతికి దారి తీస్తుందా లేదా అనే ప్రశ్న యోచించవలసి ఉన్నది." అని ఆమె సమాధానమిచ్చారు.

భారత్, పాక్ మంత్రుల స్థాయిలో సమావేశం గురించి ప్రశ్నించగా, అట్టి సమావేశం గురించి ప్రచారంలో ఉన్నదే, కాని నిర్ణయమేమీ జరగలేదని ప్రధాని అన్నారు.

భారత్, ఐక్య అరబ్ రిపబ్లిక్, యుగోస్లావియా అధినాయక సమావేశ స్థలం, తేదీ విషయంలో కూడా నిర్ణయం జరగలేదని శ్రీమతి ఇందిరాగాంధి పేర్కొన్నారు.

భారత్, చైనా చర్చలను గురించి ప్రశ్నించగా సంప్రదింపులకు భారత్ నిరాకరించ లేదని ఆమె అన్నారు. "ఏవిధంగా చర్చలకైనా మనం సిద్ధంగానే ఉన్నాము. ఏదో ఫలితానికి దారి తీసే చర్చలు ఏదో ఒక విధమైన ప్రతిపదిక అంటూ ఉండాలి." అని ఆమె వివరించారు.

తాష్కెంట్ ఒప్పందం వాటి సామరస్య స్వభావాన్ని పునరుద్ధరించటానికి క్రియాత్మకమైన చర్యలను గురించి యోచిస్తున్నట్లు లోగడ ప్రధాని ప్రకటించిన విషయం గుర్తుకు తెస్తూ, ఈ విషయంలో ఏమైనా పురోగతి ఉన్నదా అని ఒక విలేకరి ప్రశ్నించారు.

ప్రధాని సమాధానం : "పాకిస్తాన్‌లోని మన హైకమీషనర్‌తో నిరంతరం ఈ విషయం చర్చిస్తూనే ఉన్నాము. అక్కడి ప్రభుత్వంతో అయన సంప్రదిస్తూనే ఉన్నారు"

జమ్మూ, కాశ్మీర్‌లోకి పాకిస్తానీల అతిక్రమణలు తిరిగి ప్రారంభమైనాయనీ, పాకిస్తాన్ యుద్ధ నౌకాపోలు జరుపుతున్నదనీ వస్తున్న వార్తలు నిజమేనా అని ఒక విలేకరి ప్రశ్నించారు.

యుద్ధ నౌకాపోల వంటి యత్నాలేవో జరుగుతున్నట్లు పత్రికలలో వార్తలు వచ్చారుని ఆమె అన్నారు. కాని పాకిస్తానీల అతిక్రమణలేమీ జరిగినట్లు తాము భావించటం లేదని ప్రధాని అన్నారు.

కాశ్మీర్ సమస్య పరిష్కారానికి ఆచరణయోగ్యమైన చర్యలేవో పరిశీలిస్తున్నట్లు ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ ప్రకటించినట్లుగా ఒక విలేకరి ఆమె దృష్టికి తీసుకురాగా, ఆ విషయం తనకేమీ తెలియదని ప్రధాని అన్నారు.

పాకిస్తాన్ పట్ల అవసరమైన వైఖరినే చైనా పట్ల కూడా అనుసరిస్తున్నారా అని ఒక విలేకరి ప్రశ్నించగా : చైనాతో చర్చించటానికి సిద్ధమేనని తాము స్పష్టీకరించినట్లు ప్రధాని పేర్కొన్నారు "అట్టి చర్చలు ఫలప్రదం కావటానికి తగిన ప్రాతిపదిక అంటూ ఒకటి ఉండాలి మనకైనా మనం చర్చలకు తిరస్కరించ దలచుకోలేదు" అని ఆమె అన్నారు.

తాష్కెంట్ ఒప్పందాన్ని ఏకపక్ష చర్యగా భారత్ ఎంతకాలం పాటు పాటించాలని సంకల్పించిందని ఒక విలేకరి ప్రశ్నించారు.

ప్రధాని యిలా అన్నారు : తాష్కెంట్ ఒప్పందాన్ని పాటించటం భారత్, పాకిస్తాన్‌లు రెండింటికి శ్రేయస్కరం అందుచేత సంక్షోభానికి ఉద్రిక్తతకు దారితీసే చర్య ఏదీ భారత్ గైకొనలేదు. పాకిస్తాన్‌లో కూడా ఇటీవల అధ్యక్షుడు అయూబ్ మొదలైన నాయకులు పలువురు శాంతి, భారత్, పాక్ మైత్రి గురించి ప్రకటనలు చేస్తున్నారు.

ఉభయ దేశాల మంత్రులు రెండవ సమావేశంనిర్వాహ యత్నాలలో పురోగతిలేదు.

తాష్కెంట్ అణుపరీక్షల్ని నిషేధించటానికైన అధిక శక్తివంతమైన యుద్ధవిమాన ఇంధనమును సమకూర్చేయ టకు ఒక దీర్ఘకాల ఒప్పందంక్రింద అమెరికా ప్రభుత్వం అంగీకరించింది. ఆ ఒప్పందంపై అమెరికా తరపున రాయబారి శ్రీ చెస్టర్ బవుల్స్, భారత్ తరపున మంత్రిమండలి కార్యదర్శి అణుశక్తి శాఖాకార్యదర్శి, శ్రీ ధర్మవీర న్యూఢిల్లీలో మే 17 వ తేదీన సంతకాలు చేస్తున్న దృశ్యం

శీఘ్ర పురోభివృద్ధికి అనుకూల పరిస్థితి

దేశ ఆర్థికవ్యవస్థపై శ్రీమతి గాంధి వ్యాఖ్యానం: పరిశ్రమల విస్తరణ కార్యక్రమం వివరణ

న్యూఢిల్లీ, మే 19 :

ప్రస్తుతం ఎన్నో యిబ్బందుల నెదుర్కొంటున్నప్పటికీ భారత ఆర్థికస్థితి సత్వర పురోభివృద్ధికి ఉన్ముఖంగా వున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు పేర్కొన్నారు.

విదేశీ సహాయం సమస్య వివాదాస్పదమైనప్పటికీ, భారత దేశ ఆర్థిక సమస్యల సత్వర పరిష్కారానికై యితోధికంగా విదేశీ సహాయాన్ని పొందుతున్నామని నేడు పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ప్రధాని శ్రీమతి గాంధి అన్నారు.

నేటి గోష్ఠిలో అతి హెచ్చు సంఖ్యలో పత్రికా, విలేకరులు పాల్గొన్నారు. ప్రధాని పదవి స్వీకరించిన రెండవనాటి శ్రీమతి గాంధి పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగించటం యిది రెండవసారి.

దేశంలోని పారిశ్రామిక స్తోమతకు అవసరమైనంతగా దిగుమతులు చేసుకొనటం ముఖ్యమేనని శ్రీమతి గాంధి చెబుతూ, దిగుమతుల వినియోగం విషయంలో తగినంత రక్షణలు కల్పించ గలదని అన్నారు.

వాణిజ్య ప్రణాళిక పెట్టుబడి 21500 కోట్ల రూపాయలే ఉండ గలదని ప్రధాని అన్నారు.

ఉక్కు, ఎరువులు,, మానె, భారీ కర్మాగారం వంటి పారిశ్రామిక రంగంలో అభివృద్ధికై నిష్టమైన పెట్టుబడి కార్యక్రమాన్ని తయారు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు ప్రధాని వెల్లడించారు. ఈ రంగాలలో పెట్టుబడి పెట్టే విషయాన్ని నలుచేటు రంగానికి వదిలి వేయక ప్రభుత్వ రంగంలోనే చొరవ తీసుకొనటం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.

ప్రత్యేకంగా ఉక్కు కార్యక్రమాన్ని చర్చించేందుకు వచ్చేవారం వాణిజ్య సంఘం సమావేశం జరుపుతుంది ఎరువులు, రసాయనాల ఉత్పత్తిని ఎక్కువ చేసేందుకు చర్యలు తీసుకొన బడుతున్నాయి.

వెకొస్లావేకియా సహకారంతో 23000 ఉన్నల పరికరాలతో స్టీల్స్ పాత్రల కర్మాగారం త్వరలో స్థాపించబడుతుంది. ఈ కర్మాగారంలో 1968లో ఉత్పత్తి ప్రారంభమై, 1972—73 నాటికి నిర్ణీత లక్ష్యానికి చేరుకొంటుంది. రుమేనియా సహకారంతోనే యిటువంటి కర్మాగారం మరొకటి స్థాపించటానికి పరిశీలన జరుగుతోంది అని శ్రీమతి గాంధి వివరించారు.

పారిశ్రామికాభివృద్ధికై మరికొన్ని ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి. భారీ పంపులు, కంప్రెసర్స్ కర్మాగారం ఏర్పాటు గురించి సోవియట్ యూనియన్ మండి ఆగస్టు నెలలో నివేదిక అంద గలదు.

దేశంలోని ఎరువుల పరిశ్రమకు అవసరమైన పరికరాలలో చాలా వరకు తిరుచినాపల్లిలోని హెచ్ఎఫ్ కాయిలర్ కర్మాగారం వలన తీరగలవు.

ఎగుమతులు పెంపుదలకు, దిగుమతుల ప్రత్యామ్నాయాలను అభివృద్ధి చేయటానికి, ధరలను తగ్గించటానికీ, ఉన్న వనరులను పూర్తిగా వినియోగ పర్చుకొనటానికీ, పరిశ్రమలకు అవసరమైన పెట్టుబడిని అక్షర్షించేందుకు ప్రభుత్వం మార్గాలను అన్వేషిస్తున్నదని ప్రధాని పేర్కొన్నారు.

ఎరువుల విధానం గురించి ఆమె చెబుతూ వ్యవసాయోత్పత్తికి ఎరువులు, ఆత్యవసరం కాబట్టి వీటి విషయంలో ప్రభుత్వం కొన్ని సదుపాయాలు కలుగ చేసిందని అన్నారు.

మద్రాసులో ఏర్పాటు కావున్న ఎరువుల కర్మాగారానికి అవసరమైన విద్యుత్ సరఫరా యివ్వబడింది గదా యిది ఒక సాంప్రదాయం కాగలదా అని ప్రశ్నించగా "లేదు" అని ఆమె చెప్పారు.

ఎరువుల ఉత్పత్తిలో మూడింట రెండు వంతులు ప్రభుత్వ రంగంలో జరుగుతుంది కాబట్టి పంపిణీలో నలుచేటు రంగం జోక్యం ఉంటుందని భావించ నవసరం లేదని శ్రీమతి గాంధి అన్నారు.

మిజో సమస్యను ప్రభుత్వం ఎలా పరిష్కరించ దలచుకొన్నదని పెక్కుమంది సభ్యులు ప్రశ్నించారు. మిజో ప్రాంతంలో సగం విద్రోహుల అదీనంలో ఉన్నదని, అక్కడ ఉన్న ప్రభుత్వ అధికారులు కూడా తమ రక్షణకోసం వారికి డబ్బు చెల్లిస్తున్నారని సభ్యులు అన్నారు.

మిజో విద్రోహులను క్షమించే విషయానికి సావధాన తీర్మానం పరిధి తమదనీ, దేశీయాంగ మంత్రి క్షమించటం జరగదని సమాధాన మిచ్చారు సమస్య, ఆపై ప్రశ్నలు వేసే అవకాశం లేదని సభ్యులకు డాక్టర్ జకీర్ హుసేన్ అన్నారు.

శ్రీ నందా . విజయేనండి.

మిజో విద్రోహులపై తగినంత కఠిన చర్యలు గైకొనటం లేదని శ్రీ వి ఎస్. ఛోర్టియా (జనసంఘం) అన్నారు.

33 అడుగుల చేప పట్టివేత

బందరు, మే 19 . దివి తాలూకా నంగమేశ్వరంలో 24 మణుగుల పరకాకి చెందిన 'ఏలాం' (ఆస్ట్రిచ్) అనే చేపను మత్స్యశాఖ వారు మోటారు బోటు (నెం 22 రు) సమీపాన 60 అడుగుల లోతు సముద్రంలో పట్టుకున్నది. చేప పొడవు 33 అడుగులు దీనిని అమ్మగా రు 164లు వచ్చినది. ఈ ప్రాంతంలో దీనిని తినరని, దీనికి కాకినాడలాంటి కేంద్రాల్లో అమ్మితే రు 5 వేలు లభించేవని, ఈ శాఖ అధికారి శ్రీ యస్ గిరి చెప్పారు.

అణ్వస్త్రాలపట్ల ప్రభుత్వ వైఖరిలో మార్పు లేదు

ప్రధాని ఇందిరాగాంధీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 19 :

శాంతియుత ప్రయోజనాలకై అణుశక్తిని అభివృద్ధి చేసుకోవాలనే భారత ప్రభుత్వ విధానమే కొనసాగుతున్నదని ప్రధాని ఇందిరాగాంధీ నేడిక్కడి పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ప్రకటించారు.

చైనా ఇటీవల అణ్వస్త్ర పరీక్ష అనంతరం పార్లమెంటులో తన ప్రకటన, అణ్వస్త్రాల పట్ల ప్రభుత్వ వైఖరిలో మార్పును వ్యక్తపరుస్తున్నదన్న వ్యాఖ్యలను శ్రీమతి ఇందిరా గాంధి నిరాకరించారు.

అణ్వస్త్రాల విషయంలో భారత ప్రభుత్వ విధానాన్ని , శాంతంగా , స్పష్టంగా చెప్పి మన్నట్లయితే దది ఒక విలేకరి ప్రశ్నించగా ప్రధాని తన విధంగా సమాధానం చెప్పారు. శ్రీమతి ఇందిరాగాంధి : "శాంతియుత ప్రయోజనాలకై అణుశక్తిని వినియోగించటానికై సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించుకోవాలనేదే మన విధానం."

ఒక విలేకరి : మీ విధానం స్పష్టంగా మార్పు జరిగిందని తెలిపే వార్తలు వచ్చాయి. ప్రధాని ఇందిరాగాంధి . అలాగని మేము భావించడంలేదు.

విలేకరి [illegible] తయారు తేసే సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించుట కూడా ఆ విధానంలో భాగమా?

ప్రధాని సమాధానం : ఈ వ్యవహారంలో నేను నివృణురాలినికాదు

అణ్వస్త్రాలు లేని దేశాలు అట్టి ఆయుధాలను కలిగి ఉన్న దేశాలు రక్షణ కల్పించాలనే ప్రతిపాదన ఏమైనది అని ఒక విలేకరి ప్రశ్నించగా : వర్గీయ శ్రీ శాస్త్రి హయాములో అట్టి యత్నం జరిగింది కాని, ఎలక్ట్రేమీ లేకపోయిందని ప్రధాని సమాధానం చెప్పారు.

అణ్వస్త్రాన్ని తయారు చేయగల సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉన్నట్లుగా ఆఫ్రికా ఆసియా రాజ్యాలుఒక్కుమ్మడి కలిగించటానికై జపాన్ రాజధానికాయిన ప్రాంతంలోభారత్ త్వరలోనే భూగర్భ అణ్వస్త్ర పరీక్ష జరుపనున్నదని ఒక విదేశీ పత్రికలో ప్రచురితమైన వార్తను గురించి ఒక విలేకరి ప్రశ్నించారు.

"అది అతి స్వల్పమైన ప్రశ్నకాదు కాదు మూర్ఖాన్ని వెల్లడించటమే. కాగలదు." అని ప్రధాని అన్నారు.

అణ్వస్త్రాన్ని తయారు చేయటంలో ప్రధాన సమస్య విషయంలో ఏ ప్రభుత్వమైనా శీఘ్రకాలంలో జరుపుతే మీరాన్ని విశేషాలను అని ఒక విలేకరి ప్రశ్నించారు.

శ్రీమతి ఇందిరా గాంధి : ఆ విషయంలో మీరే నిర్ణయానికి రావచ్చు.

18 నెలల కాలంలో 18 లక్షల రూపాయల ఖర్చుతో భారత్ ఆణుబాంబును తయారు చేయగలదని వర్గీయ డాక్టర్ హోమీ. జె. భాభా లోగడ చేసిన ప్రకటనను ఉదహరిస్తూ, ఈ అంచనాలో మార్పేమైనా ఉన్నదా ఒక విలేకరి ప్రశ్నించాడు.

ప్రధాని సమాధానం : 18 లక్షలంటూ యనేది పోస్తాన్నదమైన అంచనా అణ్వస్త్రం తయారు చేయటానికి అంతకన్నా చాలా ఎక్కువే ఖర్చు అవుతుంది.

—o—

రాష్ట్రంలో మరో ఆరు కొత్త కళాశాలలు

జూన్ నుండి ప్రారంభం ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, మే 19 :

మాచర్ల, మార్కాపురం, ప్రొద్దుటూరు, నూజివీడు, తాడేపల్లిగూడెం రామచంద్రపురం పట్టణాలలో యీ జూన్ నుంచి కొన్ని పట్టణాలలో కిమిటలు నిర్వహించే కళాశాలలు, కొన్నిటిలో సమత్వం నిర్వహించే కళాశాలలలూ ఏర్పాటు కాబడుతున్నాయని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి యిన్నాళ్ళ ఆంధ్రపత్రిక ప్రతినిధికి తెలియ జేశారు.

తాడేపల్లిగూడెంలో కళాశాల పెట్టడానికి ప్రజల నుంచి వసూలు చేసిన మూడు లక్షలకు ఒక చెక్ శ్రీ పాలేటి వెంకటస్వామి, శ్రీ విరి ఆంజనేయులు, శ్రీ పెండు వరసింహారావు, శ్రీ అల్లూరు కృష్ణరావు, విద్యాశాఖ కార్యదర్శికి శ్రీ ఎం. రామేశంకు సమర్పించారు. ఈ రాయబార వర్గం వారు పి. డబ్ల్యు. డి మంత్రి శ్రీ తాపేటి రామలింగారెడ్డితో సహితంగా ముఖ్యమంత్రిని కలిసి తాడేపల్లిగూడెంలో కళాశాల ఏర్పాటు పెంటనే చర్య తీసుకోవలసిందని విన్నవించారు

కళాశాలకు తాడేపల్లిగూడెంలో స్థలము భవనాలు ఏర్పాటయ్యే వరకు పెంటపాడులో పాతిపదిక క్షణిక కళాశాలలో యీ కొత్త కళాశాల ఏర్పాటవుతుంది.

పొద్దుటూరు కళాశాల సంఘం వారు ముఖ్యమంత్రికి 25వ తేదీ మూడు లక్షల నిధిని సమర్పించటానికి వస్తున్నారు.

సరిహద్దు గ్రామంపై పాకిస్తానీయుల దాడి

కలకత్తా, మే 19 : సరిహద్దుగల జిల్లాపై గురి పల్లంలోని బన్సగురి గ్రామంలోని 15 మంది పాకిస్తాన్ జాతీయులు మే 17 వ తేదీన అక్రమంగా ప్రవేశించి, ఒక జాతీయుని గ్రామాన్ని దోచుకొన్నట్లు అధికారులకు గా అందిన వార్తలవల తెలుస్తున్నది.

విద్రోహులు ఇంటిలోని వారి కొట్టాయి, నాలుగు రుపుండ్లు, పేర్చాపి, కొన్నిపాత్రలతో పారిపోయారని తెలుస్తున్నది.

ఏ.ఐ.సి.సి.కి ఏర్పాట్లు

బొంబాయి, మే 19. ఏ. ఐ. సి. సి సమావేశం నిందర్భంగా, సమావేశం జరిగే ఆజాద్ మైదాన్ హాలులో, వందల మంది కెలిక్యూలకేమ్లు సిద్ధంచేస్తున్నారు, సాంకేతికులు, అలంకరణలుచేసేవారు రాత్రింబగళ్లు ఏర్పాట్లు చేస్తున్నారు.

సమావేశం మే 21 వ తేదీ ప్రారంభమవుతుంది.

హాలుకు సమీపంలో వున్న విక్టోరియా జుబిలీ సాంకేతిక సంస్థ హాస్టల్‌లో కూడా ఏర్పాట్లకు తుది మెరుగులు దిద్దబడుతున్నాయి ఈ హాస్టల్‌లో ఏ. ఐ. సి. సి. కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తారు. ఆంధ్రప్రదేశ్, మద్రాసు నుంచి వచ్చిన ప్రతినిధులకు ఇందులో వసతి సౌకర్యం కలుగజేస్తారు.

ఇదే హాలులో రెండు సంవత్సరాల క్రితం జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షతన ఏ. ఐ. సి. సి. సమావేశం జరిగింది.

సమావేశానికి సంబంధించిన దేశీయ, విదేశీయ కెలిగ్రాములకోసం తంతి తపాలా శాఖ అక్కడ ఒక ప్రత్యేక శాఖను ఏర్పాటు చేస్తున్నది సమావేశం జరిగేకాలంలో ఈ శాఖ రాత్రింబగళ్లు పని చేస్తుంది.

సమావేశ స్థలానికి దూర ప్రాంతాలకు ట్రంక్ కెలిఫోన్ సౌకర్యాలు కూడా కలుగజేయబడతాయి.

ప్రతినిధులు, పరిశీలక అభ్యర్థులకు వేరు వేరు శిబిరాలు, పి [illegible] రిజర్వు చేసుకొనే పదుపాయం కూడా కలుగజేయబడుతుంది.

దేశంలో దుర్భిక్షంవల్ల 4 66కోట్లమందికిదెబ్బ

ప్రధాని ఇందిర వెల్లడి . 24 వేల సహాయ కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టినట్లు ప్రకటన

న్యూఢిల్లీ, మే 19 :

మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, ఆంధ్ర, గుజరాత్, ఒరిస్సా, పంజాబ్‌లలోని 117 జిల్లాలలో వ్యాపితమైన కొరత పరిస్థితులకు 4 కోట్ల 66 లక్షలమంది ప్రజలు గురి అయ్యారని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడొక విలేకరుల గోష్ఠిలో వెల్లడించారు

కైరో, మే 19 : భారత ప్రధాని ఇందిరాగాంధి, యుగోస్లావ్ అధ్యక్షుడు టిటో, ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ సమావేశం జరపాలన్న ప్రతిపాదన పట్ల సోవియట్ ప్రధాని కోసిగిన్ వైఖరి ప్రకటించినట్లు తెలుస్తున్నది.

అధ్యక్షుడు నాసర్‌తో భారత్‌ను గురించి చర్చిస్తున్న సందర్భంలో ప్రధాని కోసిగిన్ పై అభిప్రాయం వ్యక్త పరిచినట్లు తెలుస్తున్నది.

భారత్ ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, నిధానాలను గురించి కూడా వారు చర్చించారని అభిజ్ఞ వర్గాల ద్వారా తెలిసింది.

చైనా జరిపిన 3వ అణ్వస్త్ర పరీక్ష, అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం అవశ్యకత గురించి కూడా వారు చర్చించారు.

ఈ విషయాలపై చైనా ప్రధాని జౌట్‌లో ఇక్కడికి వచ్చే సందర్భంలో నాసర్ ఆయనతో చర్చించ గలరని భావించటం జరుగుతున్నది.

మిజో విద్రోహులను ప్రభుత్వం క్షమించదు

న్యూఢిల్లీ, మే 19

మిజో విద్రోహులను క్షమించాలని ప్రభుత్వం భావించటం లేదనీ, తగినంత గట్టిదర్యలు వారిపై తీసుకోవటం లేదన్న వాదన ఆధారరహితమనీ, దేశీయాంగమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు రాజ్యసభలో చెప్పారు.

డాక్టర్ ఎమ్. ఎస్ సిద్ధూ ప్రభృతులు ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి సమాధానమిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

దేశ సమగ్రతను కాపాడటం కోసం మిజో తిరుగుబాటు దారులపై తీవ్రమైన చర్యలను తీసుకొనటం జరుగుతోంది.

వాణిజ్య త్రయ సభపట్ల రష్యా వ్యతిరేకం

న్యూఢిల్లీ, మే 19 :

కైరో, మే 19 : భారత ప్రధాని ఇందిరాగాంధి, యుగోస్లావ్ అధ్యక్షుడు టిటో, ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ సమావేశం జరపాలన్న ప్రతిపాదన పట్ల సోవియట్ ప్రధాని కోసిగిన్ వైఖరి ప్రకటించినట్లు తెలుస్తున్నది.

అధ్యక్షుడు నాసర్‌తో భారత్‌ను గురించి చర్చిస్తున్న సందర్భంలో ప్రధాని కోసిగిన్ పై అభిప్రాయం వ్యక్త పరిచినట్లు తెలుస్తున్నది.

భారత్ ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, నిధానాలను గురించి కూడా వారు చర్చించారని అభిజ్ఞ వర్గాల ద్వారా తెలిసింది.

చైనా జరిపిన 3వ అణ్వస్త్ర పరీక్ష, అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం అవశ్యకత గురించి కూడా వారు చర్చించారు.

ఈ విషయాలపై చైనా ప్రధాని జౌట్‌లో ఇక్కడికి వచ్చే సందర్భంలో నాసర్ ఆయనతో చర్చించ గలరని భావించటం జరుగుతున్నది.

VIJAYA
రేఖా & మురళీ ఆర్ట్స్
పెద్దలకు, నా అభిమాన ప్రేక్షకులకు
హృదయపూర్వక నమస్కారాలు. పాట్టిఫ్లీడరు చిత్రాన్ని మీరు చూచి, నన్ను ఎంతో ప్రేమ పూర్వకంగా అభిమానించి పంపిన సందేశాలు, ఆశీస్సులు, అందాయి తాపున విజయంలో భాగస్వాములై నాతో పనిచేసిన సాంకేతిక వర్గం, నటీనటుల తరఫున, మీ అందరికీ కళాభివందనాలు.
మీరు చూపుతున్న అఖండమైన ఆదరణతో పాట్టిఫ్లీడరు విజ్ఞంగా గట్టిగా వెళ్లుతున్నాడు. యిది వెయ్యి ఏనుగుల బలం!.
రేఖా & మురళీ ఆర్ట్స్ త్వరలోనే మరొక చిత్రం మీకు అందజేస్తుంది.
నమస్తే
మీ ఆనందమే నా భాగ్యం
మీ పద్మనాభం
Roopalee
బాలాజీ

విజయవాడలో ఉద్యోగిత

విజయవాడ, మే 19 :

విజయవాడలో నేటి అత్యధిక ఉద్యోగిత 114 పాదరసం డిగ్రీలు వున్నది.

మెడికల్ రిజిస్ట్రేషన

హోమియోపతిక్‌డాక్టర్లుగా రిజిస్టర్‌పరిచి పిండి లేక ఇంగ్లీషులో మాకు వ్రాయండి.
Board of Homeopathic Practitioners
Punjab Fazilka (Punjab).

వైద్యము

ఋతుక్రమం అలస్యం ? A-1 Lady's Pills విశ్వసనీయం, భద్రంగా, శీఘ్రంగా, మలభంగా, చౌకగా క్రమపరచును. ట్యూబ్ రు. 5—50 పీసా రు. 10/—ఎక్కువ పరిమాణములో రు. 55/—ఆంధ్రలో కొమిస్సు అందరివద్ద లభించును. ఉత్పత్తి దారులు దేవి&కంపెనీ, పేరేరి, మద్రాసు—7. స్టాకిస్టులు:- (1) పాపమవుంట్ మెడికల్ స్టోర్సు, మెయిన్‌రోడ్ విశాఖపట్నం—1. (2) అరవింద మెడికల్ స్టోర్స్, పార్క్ రోడ్, విజయవాడ—1.

కావలెను

P.W.D, మునిసిపాలిటీ, జిల్లా పరిషత్తు & ప్రాజెక్టు డిపార్టుమెంటులందు, వోవర్‌సీర్ & డ్రాఫ్ట్‌మెన్‌గా పనిచేసే నెల 1కి రు. 150 మందికి రు. 230 వరకుజీతం సంపాదించుటకు, శిక్షణ పొందుటకు P.U.C., S.S.L.C. H.S.C. & S.S.C., పరీక్షలలో పాస్ లేక పెయిల్ అయిన అభ్యర్థుల మంచి దరఖాస్తులు కోరబడుచున్నవి. ప్రాస్పెక్టస్సు & అప్లికేషన్ ఫారంకు రు. 1—50 M.O.చేయవలెను. (Guarantee of appointment) General mathematics విద్యార్థులు కూడ అర్హులు K. Nagabhushanam (BE) Principal, S C Engineering College, Bellary(Regdby Govt)

ఏలూరు మునిసిపాలిటీ

టెండరు నోటీసు

1966—67 సంవత్సరమునకు "డ్రైన్లు క్లీనింగ్ స్టేషనరీ సామానులు" సరఫరా చేయుటకుగాను ఎలుచేసిన టెండర్లు ఏలూరు మునిసిపాలిటీ యొక్క సెక్రటరి వారిచ స్పెషల్ ఆఫీసరు వారిచే 31—5—1966 పాయంకాలం 4 గంటలవరకు తీసుకొనబడి అదే రోజు సా. 4—30 గంటలకు తెరువబడును. ఒక్కొక్క టెండరు ఫారమునకురు. 2/— అను ఏలూరు మునిసిపల్ ఖజానాలో చెల్లించి ఫారములు పొందవచ్చును. ఇతర వివరములు వీకువికోఱకై మా మునిసిపల్‌ఆఫీసునుండి ఆఫీసు పనివేయు సమయమున పొందవచ్చును.

(సం.) జి. నరసింహస్వామి,
ఏలూరు 17-5-66 } సెక్రటరి & స్పెషల్‌ఆఫీసర్ మునిసిపల్ ఆఫీస్

డబ్ల్యు. జి. వి. సాయంత్రపు కళాశాల, భీమవరం.

డబ్ల్యు. జి. వి. కళాశాలలో పాయంత్రపు తరగతులు 1966 జూన్ నెల 15వ తేదీనుండి ఆర్ట్స్ మరియు కామర్స్ సబ్జెక్టులలో ప్రీ—యూనివర్సిటీ మరియు డిగ్రీ కోర్సులు ప్రారంభమగును.

ఉద్యోగస్థులకే ప్రధానంగా ప్రవేశము నిర్దేశింపబడినది. కాని తగినన్ని సీట్లు లభించినచో డిగ్రీ కాలేజీలో ప్రవేశమునకు అర్హులైన విద్యార్థుల విషయము ఆలోచింపబడును.

25పైసలు చెలువుగలపోస్టేజీస్టాంపులు పంపి ప్రిన్సిపాల్ నుండి ప్రాస్పెక్టస్, దరఖాస్తు ఫారంలు పొందవచ్చును. దరఖాస్తులు అందుకొను ఆఖరు తేది 1-6-1966.

(సం.) లక్ష్మీనాథరావు,
ప్రిన్సిపాల్.

విజయవాడ కో-ఆపరేటివ్ ట్రెయినింగు ఇన్‌స్టిట్యూట్ లిమిటెడ్, విజయవాడ

విజయవాడ కో—ఆపరేటివ్ ట్రెయినింగు ఇన్‌స్టిట్యూట్‌లో 1—7—1966 నుండి 31—5—1967 వరకు సహకారశిక్షణ యివ్వబడును. ఈ క్రింది అర్హతలు గల దరఖాస్తుదారులు వారి దరఖాస్తులను అచ్చు ఫారములో 20—6—1966 తేదీలోగా శిక్షణాలయము చేరునట్లు పంపవలెను.

అర్హతలు: ఎస్. ఎస్. ఎల్. సి. లేదా మెట్రిక్యులేషన్ లేదా 11 వ తరగతి ఉత్తీర్ణులయి, యూనివర్సిటీ ప్రవేశము నిమిత్తము అర్హులైనవారు లేదా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషను పరీక్షలకు కూర్చునేందుకు తగిన అర్హతలు కలిగిన అభ్యర్థులు మరియు ఉన్నత విద్యార్థులు కలిగియున్న వారు మరియు కో—ఆపరేటివ్ డిపార్టుమెంటులోగాని, కో—ఆపరేటివ్ సంఘములలో కనీసము 3 సంవత్సరములు తక్కువ గాకుండా పనిగా సర్వీసు కలిగియుండి ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో—ఆపరేటివ్ యూనియన్, హైదరాబాద్‌వారిచే కనీస విద్యార్థులయిండి మినహాయింపబడినవారు దరఖాస్తులు పంపుకొనవచ్చును.

1966 జూలై నెల 1 వ తారీఖునకు 16 సంవత్సరములు వయస్సు నిండియుండవలెను.

ఈ శిక్షణాలయములో ప్రవేశించుటకు కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలలో కో—ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుల ఏరియాలోని (కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలు మరియు పశ్చిమ గోదావరిజిల్లా, భీమవరం తాలూకా)వారికి మాత్రమే అర్హతగలదు.

అచ్చు దరఖాస్తులు ఈ క్రిందివారినుండి మనియార్డరు ద్వారా రు. 3—15 లు చెల్లించినగాని లేక ప్రతిరోజు ఉదయము 7 గంటలనుండి 12 గంటలవరకు స్వయముగా ఆఫీసులో రు. 3—00 లు చెల్లించి గాని పొందవచ్చును.

పోస్టులు అర్హులు అంగీకరించబడవు.

టి. జె సామ్యూయల్ రాజు, బి.ఎ.బి.ఎల్,
డిప్యూటీరిజిస్ట్రార్/ప్రిన్సిపల్, కో—ఆపరేటివ్ ట్రెయినింగుఇన్‌స్టిట్యూట్, విజయవాడ—3.

రైతులకు సబ్సిడీ ధరకు ట్రాక్టర్ల సప్లయ్

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి సూచన

("ఆంధ్రపత్రిక ప్రతినిధి") హైదరాబాదు, మే 18:

వ్యవసాయోత్పత్తులు శీఘ్రగతిని అభివృద్ధి పరచేందుకు వీలుగా రైతులకు లాభ నష్టాలు లేనిపద్ధతిలో సబ్సిడీ ధరలకు ట్రాక్టర్లువంటి వ్యవసాయ పరికరాలను సరఫరా చేయవలసిన అవసరం ఎంతైనా కలదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. రామారెడ్డిగారలు నేడు వక్కాణించారు.

రాజేంద్రనగర్‌లో ప్రభుత్వ వ్యవసాయ పరిశోధనాసంస్థవారి పొలములో హంగరీ ట్రాక్టరు ప్రదర్శన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ, ముఖ్యమంత్రి పైవిధంగా పేర్కొన్నారు. ప్రజేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈ సభకు అధ్యక్షతవహించారు.

రైతుల వ్యవసాయ పనిముట్లు కొనగోలు చేసుకొని, నిర్వహించడంలో తోడ్పడేందుకు ప్రతి బ్లాకులోను ఒక పరికరాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. వేలాది రూపాయలు వ్యయపరచి రైతులు వ్యక్తిగతంగా ట్రాక్టర్లు కొనే స్థితిలో లేరని ఆయన అన్నారు. వ్యవసాయం భారతదేశపు ప్రధాన పరిశ్రమ అని ఆయన అన్నారు. ఉత్పత్తికి దోహదం చేసేవర్యలను సక్రమంగా సమీకరించినట్లయితే, స్వయ సాయం మనలాంటిది అయిన పేర్కొన్నారు. భారతప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వాలు ఇటీవల వ్యవసాయంపట్ల ఇతోధిక శ్రద్ధవహిస్తున్నందుకు ముఖ్యమంత్రి హర్షం వ్యక్తపరిచారు.

పరిశోధన, విస్తరణ వ్యవసాయానికి ముఖ్యమైనవి, అధికారులు వీటిని మరువరాదని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు. పరిశోధన నిరంతరం కొనసాగవలసిన ప్రక్రియ అని, వ్యవసాయాభివృద్ధికి అది అవసరమని ఆయన తెల్పారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు పరిశోధనను దురదృష్టవశాత్తు నిర్లక్ష్యం చేసినందుకు ముఖ్యమంత్రి విచారం వ్యక్తపరిచారు. భూమికి ఎంతకీరు, ఎరువులు కావాలన్న విషయమై పరిశోధన జరగాలని ఆయన సూచించారు.

సభ్యుడు శ్రీ తిమ్మారెడ్డి ప్రసంగిస్తూ, రైతులకు చౌకధరకు ట్రాక్టర్లు సరఫరా జరిగేటట్లు చూడవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వ్యవసాయోత్పత్తులకు ధరలు నిర్ణయించడంలో కేంద్ర ప్రభుత్వం నిదానమైందనుకు ఆయన అందోళన వ్యక్తపరిచారు. ట్రాక్టర్లు నిర్వహణకు అవసరమైన ఆయిల్ ధరలు ఒక్కసారి పెరిగి పోయాయని, వ్యవసాయోత్పత్తుల ధరలు పెరగడంలేదని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

రాష్ట్ర రాజకీయ పరిస్థితి సందర్భంగా కేంద్ర ఆహారశాఖమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం కాకినాడ వచ్చినప్పుడు, వ్యవసాయోత్పత్తులకు ధరలు నిర్ణయించే విషయం ఆయనతో ఏ ముఖ్యమంత్రి చర్చించగలరని శ్రీ తిమ్మారెడ్డి ఆశాభావం వెలిబుచ్చారు. రైతులు వ్యవసాయోత్పత్తి పెంపొందించడానికి ట్రాక్టర్లు దోహదం చేయగలవని శ్రీ తిమ్మారెడ్డి వివరించారు.

భారత్‌లోని హంగరీ వాణిజ్యకార్యాలయం అధికారి పర్ బుజే అంతకుముందు మాట్లాడుతూ, హంగరీ ప్రకటంగా భారత్ మార్కెట్‌లో "యూనివర్సల్ పోర్‌పిల్ డీపెల్ ట్రాక్టర్లు" ప్రవేశపెడుతున్నదని చెప్పారు. ఈ ట్రాక్టర్‌ధర రు. 33,193లు.

భారత్ ఇండస్ట్రీస్, కమర్షియల్ కార్పొరేషన్ (కలకత్తా) తరపున శ్రీ గోయెంకా స్వాగతం చెప్పారు. శ్రీ దారా ధర్మారావు వందన సమర్పణ చేస్తూ, నవభారత్ అగ్రికల్చరల్ కమర్షియల్, కార్పొరేషన్ తరపున నెహ్రూ స్మారకనిధికి రూ. 1116 లు విరాళం ప్రకటించారు.

రాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టర్ డాక్టర్ టి. వి. రెడ్డి అంతకుముందు ఈ సభల్లో ప్రయోగాత్మకంగా చేసిన కృత్రిమ జొన్న, కైచుంగ్‌టేక్ పైర్లను ముఖ్యమంత్రి ప్రభుత్వులకు చూపించారు.

కేంద్రం సిబ్బందికి అదనపు భత్యం

న్యూఢిల్లీ, మే 18 : జీవన వ్యయంలో పెరుగుదలను జీతంలో భర్తీచేసే విషయాన్ని గురించి కేంద్రప్రభుత్వోద్యోగుల ప్రతినిధులు ఈ నెల 25వ తేదీన ఆర్థికమంత్రిత్వశాఖ అధికారులతో చర్చలు జరుపుతారు.

ఉద్యోగుల ప్రతినిధులు నేడు ఆర్థిక మంత్రి శ్రీ టిటి కృష్ణమాచారిని కలుసుకుని వస్తు రూపంలో అదనపు భత్యాన్ని చెల్లించే పథకాన్ని ప్రవేశపెట్టడానికి ముందు 1966 జనవరి ఒకటవ తేదీవరకు జీవనవ్యయంలో సంభవించిన పెరుగుదలకు లెక్కించి రూపంలో పరిహారాన్ని చెల్లించాలని కోరారు.

—:o:—

శ్రీ సిద్ధినాథశర్మ కాలధర్మం

అస్సాం రెవిన్యూమంత్రి

షిల్లాంగ్, మే 18 : అస్సాం రెవిన్యూ మంత్రి శ్రీ సిద్ధినాథశర్మ తన 75 వ ఏట పేటేర్మాత్రి ఇక్కడ తమ నివాసగృహంలో కాలధర్మం చెందారు. ఆయనకు భార్య, అయిదుగురు కుమారులు, ఎనమండుగురు కుమార్తెలు వున్నారు.

'భారత్‌పై చైనా పాకిస్తాన్‌ల కుట్ర'

అసత్యమని భుట్టో ప్రకటన

కరాచీ, మే 18: ఇతరదేశాల వ్యవహారాలలో విదేశీ జోక్యాన్ని పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ జె.ఎ. భుట్టో నేడు నిరసించారు. వియత్నాం పరిస్థితిని దృష్టిలో పెట్టుకొనే ఆయన ఈ వ్యాఖ్య చేశారు.

వియత్నాంలో అమెరికా వర్యను పాకిస్తాన్ కేబినెట్ మంత్రి ఖండించడం ఇదే మొదటి సారి.

ఒక దేశం వ్యవహారాలలో మరొకదేశం జోక్యం చేసుకున్నట్లయితే ప్రతిఘటన శక్తుల బలపడగలవని అగ్రరాజ్యాలు గుర్తించాలని ఆయన అన్నారు.

భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్తాన్ చైనాను కుట్ర చేస్తున్నవన్న వాదాన్ని ఆయన త్రోసిపుచ్చారు.

విజయవాడ అగ్ని బాధితులకు సహాయం

శ్రీ జి కామరాజుచే రు 1116 లు విరాళం

విజయవాడ, మే 18 : విజయవాడ అగ్ని బాధితుల సహాయార్థం పూర్ణాపిక్చర్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జి. కామరాజు రు.1116 విరాళాన్ని చెక్కుద్వారా కృష్ణాజిల్లా కలెక్టర్‌కు అందజేశారు.

అగ్నిబాధితులకు పునరావాస సౌకర్యం నిమిత్తం ఉదారంగా విరాళాలివ్వవలసిందిగా జిల్లాకలెక్టరు చేసిన విజ్ఞప్తి ఫలితంగా శ్రీ ఎం. సి. ఎ (విజయవాడ)వారు పిల్లలకు పాలు పంపిణీచేశారు. శ్రీ బాదిగ శేషగిరిరావు రు. 1500—లు విరాళం, విజయవాడ మోటారు మర్చంట్సు అసోసియేషనువారు రు. 6000—లు విరాళం యిచ్చారు.

దేశమంతటా చౌక డిపోల ఏర్పాటు

ధరల పెరుగుదల నిరోధానికి అవసరమని పాట్నా సభలో శ్రీ చవాన్ సూచన

పాట్నా మే 18

ద్రవ్యోల్బణాన్ని, ధరల పెరుగుదలను నిరోధించడానికి దేశమంతటా చౌక దుకాణాలను ఏర్పాటు చేయడం ఒక్కటే మార్గమని రక్షణ మంత్రి శ్రీ వై బి చవాన్ నేడిక్కడ సూచించారు.

ఈ దుకాణాలలో సరుకులను నిర్ణీత ధరలకు అమ్మాలని ఆయన చెప్పారు.

ప్రయోగాత్మకంగా ప్రతి రాష్ట్రంలోనూ కొన్ని జిల్లాలలో మొదట ఈ పద్ధతిని అమలు జరపాలని, ఆ తర్వాత దేశమంతటికీ దానిని విస్తరింపజేయాలని ఆయన అన్నారు.

తూర్పు రైల్వే కార్మిక వార్షిక మహాసభకు శ్రీ చవాన్ ప్రారంభోత్సవంచేస్తూ, కార్మికులకు అర్థికంగా ఎలాంటి ప్రయోజనం సిద్ధించినా, ధరలు పెరగడంతో ఆ ప్రయోజనం నిలువ ఉండడం లేదన్నారు.

సమాజంలో బీదవర్గాల శ్రేయోభివృద్ధికి తీవ్రకృషి

సాంఘిక కార్యకర్తలకు శ్రీ మెహతా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 18 :

సమాజంలో బీదవారు, బలహీన వర్గాల శ్రేయోభివృద్ధికై ఒక వర్గాన్ని ఏర్పాటు చేయవలసిందిగా సాంఘిక కార్యకర్తలకు ప్రణాళిక, సాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీ జశోక్ మెహతా నేడు విజ్ఞప్తి చేశారు

"బీదవర్గాల కోర్కెలకు అనుగుణంగా తగు విధంగా ప్రణాళికాప్రయోజనాన్ని సేకరించగలిగే మన సాంఘిక వ్యవస్థలో అంతగా మార్పు వెందదని, మన ఆర్థిక వ్యవస్థలో ప్రగతి సాధించలేమని ఆయన అన్నారు.

వివిధ రాష్ట్రాల, సాంఘిక సంక్షేమ సలహా సంఘాల అధ్యక్షుల సమావేశానికి శ్రీ మెహతా ప్రారంభోపన్యాసం చేస్తూ, పంచవర్షాల అవసరాలను వివరిస్తూ, బీదవారు, సమాజంలో నిర్లక్ష్యం చేయబడుతున్న వారి సంక్షేమానికి అనుకూలంగా ప్రణాళికాప్రయోజనాలు జరగాలని రాజకీయ నాయకులు, తరచుగా పేర్కొంటున్నారని, ఇపుడు తాను ఏర్పాటు చేయవలసిందిగా సూచిస్తున్న వర్గం పరిమిత రాజకీయ ప్రయోజనానికి కాక, బీదల సంక్షేమం కోసం ఉద్దేశించినదని ఆయన అన్నారు.

ఆర్థిక ప్రగతిలో పెద్ద ముందడుగు వేయడానికి ప్రభుత్వ కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతును కల్పించేందుకు సాంఘిక కార్యకర్తలు కృషి చేయాలని కూడా శ్రీ మెహతా విజ్ఞప్తి చేశారు. ఉత్పత్తి పెంచడానికి, సంక్షేమాన్ని గురించి ప్రసంగించడం వృథా అని అన్నవలసిన్నారు. న్యాయ ప్రణాళికలో పనులు అధికంగా పెంపొందించాలని ప్రభుత్వం తలపెట్టిందని, ప్రజా సంక్షేమ సాధనకు పనులు మరల్చేందుకు తగిన వాతావరణం కల్పించాలని కూడా తల పెట్టిందని ఆయన అన్నారు.

గత నాలుగేండ్లలో మన దేశంపై జరిగిన దురాక్రమణల వల్ల దేశ పనులు పరిస్థితి దెబ్బతిన్న మాట వాస్తవమని, అయితే విదేశీ సమస్యల వల్ల ప్రజలలో అప్రమత్తత పెరిగిందని ఆయన అన్నారు. సాంఘిక కార్యకర్తలు ప్రణాళికా కార్యక్రమాలు అమలు జరిపేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

—:o:—

బొంబాయిలో ఇందిర, కామరాజ్ లకార్యక్రమం

బొంబాయి, మే 18 : ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజనాడార్ ఎ. ఐ. సి. సి. సమావేశం సందర్భంగా ఈనెల 21 వ తేదీనుంచి ఇక్కడ మకాం చేసిన సమయంలో పెక్కు కార్యక్రమాలు పాల్గొంటారు.

ఈనెల 20 వ తేదీ సాయంత్రం వారిరువురూ విడివిడిగా ఇక్కడకు వస్తారు. ప్రధానమంత్రి శ్రీమతి ఇందిర 21 వ తేదీన ప్రెస్ గిల్డ్‌వారి విందులో పాలొ ని, ఛాపతిలో జరిగే జహిరంగసభలో ప్రసంగిస్తారు. సోమవారం నగర సాంఘిక విద్యాశాఖవారి నిరక్షరాస్యత నిర్మూలన కార్యక్రమానికి ప్రధానమంత్రి ప్రారంభోత్సవం చేస్తారు.

అదివారం ఉదయం యువజన సభలో ప్రధానమంత్రి, కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రసంగిస్తారు. నగరంలో మహిళాసంస్థల ప్రతినిధుల సమావేశంలో కూడా వారిరువురూ ప్రసంగిస్తారు.

—:o:—

మూడేళ్ల బాలిక సజీవ దహనం

బెస్వాడ గ్రామంలో అగ్నిప్రమాదం ఫలితం

హైదరాబాద్, మే 18 : నిజామాబాద్ జిల్లా, బెస్వాడ గ్రామంలో గత సోమవారం సంభవించిన అగ్నిప్రమాదంలో మూడేళ్ల బాలిక దుర్మరణం పాలయినట్లు, నాలుగేళ్ల పసరురాజు ప్రీతి అతనుట్లు నేడిక్కడకు అందిన అధికార సమాచారంద్వారా తెలుస్తున్నది.

కిరోసిన్‌వోట్లు, గృహనిర్మాణ సామగ్రులు కూడా దగ్ధమైనట్లు తెలుస్తున్నది.

* * ఆకాశవాణి * *

[తెలుగులో వార్తలు : ఉ॥ 7; మ॥ 1-50 సా॥ 7, ఆంగ్లంలో వార్తలు : ఉ॥ 8; మ॥ -30; సా॥ 6: రా॥ 9]

శనివారం: మే 21

హైదరాబాద్-ఎ
(405.4 మీ)

ఉ : 6.00 సుప్రభాతం వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 వాద్యగోష్ఠి 7.15 సంగీత శిక్షణ 7.30 వేణువు 7.45 సుగం సంగీత్.

మ : 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 తరుణ భారతి 1.40 చిత్రపద్‌పే 3.30 బాలానందం.

సా : 5.30 స్థానిక ప్రకటనలు 6 30 వ్యవసాయిక విషయాలు 7.15 దీక్ష 7.45 వాణిక 9.30 అఖిలభారత సంగీత కార్యక్రమము 11.05 ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి
కడపే 333.3 మీ
విశాఖపట్టణం : 322 6 మీ
సా : 5.30 మండి రా : 9 30 వరకు
(89.42 మీ)

ఉ : 6.00 ఎ వరె. 8.00 ఎ వరె
మ : 12.30 ఎ వరె 2.10 గానమధ 2.20 లలిత సంగీతం 2 30 ఎస్. పద్మ, ఎస్. రాజకుమారి 3.30 ఎ వరె.
సా : 5.30 ఎ వరె 7 15 ఎ వరె 8.20 వేణువు : నిలయవిద్వాంసుడు 8.30 ఎ వరె 9.30 ఎ వరె 11.05 ప్రసారసమాప్తి.

విజయవాడ
(357.1 మీ)

ఉ : 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.50 వాద్య సంగీతం 7.15 సంగీత శిక్షణ 7.30 పాలవెల్లి 8.30 మొహమ్మద్ ఖాసిం పాపెల్, క్లారినెట్.

మ : 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 తరుణభారతి.

సా : 5 30 స్థానిక ప్రకటనలు 5 35 లలిత సంగీతం 6.05 వాద్య బృందం 6 30 వ్యావసాయిక విషయాలు 7.15 దీక్ష 7.45 ప్రాగ్జ్యోతి 8 00 కల్పలత 8.40 లలిత సంగీతం 9 30 లలితభారత సంగీత కార్యక్రమము 11.05 ప్రసారసమాప్తి.

మద్రాస్-ఎ
(416.7 మీ)

ఉ : 6.00 వందేమాతరం 6.05 కొత్త మంగళం వి. ఎస్. శ్రీనివాస్ 6.45 తుద. ప్పెడల్‌గల్ 7.00 వాద్య సంగీతం 7.30 సంగీతామృతం 8.15 దేవకీ తంగవు 9.15 చిత్రగానం 9.45 వాద్య సంగీతం 10.00 కొత్తమంగళం వి. ఎస్. శ్రీనివాస్ 10.30 మధుర గీతం.

మ : 11.55 ప్రాంతీయ సెయిదిగల్ 12.00 కొట్టయూర్ తంగవేలు 12 30 ఎస్. ఎస. చిదంబరం కృతులు 1.00 కొట్టయూర్ తంగవేలు 1.40 వాద్యగోష్ఠి 2 10 బి. ఆర్. గోపాలకృష్ణన్ వేణువు 2 40 హరికేశవల్లూర్ ఎస్. వైద్యలింగం 3 10-ఎస్. లలిత 4.10 ముత్తుకువియల్ పిల్లలకు (తమిళం) 5 00 బి. ఆర్ గోపాలకృష్ణన్ వేణువు 5.30 హరికేశవల్లూర్ ఎస్. వైద్యలింగం 6.20 చిత్రగానం 6 40 పుదనోక్కు 7.00 సంగీత మంజరి 7.30 వ్యవసాయదారులకు 8.00 బాల రామాయణం 9.15 సాంస్కృతి కార్యక్రమము 9 30 అఖిలభారత సంగీత కార్యక్రమము 11 00 వాద్యగోష్ఠి 11 30 కదంబం 12 00 ప్రసారసమాప్తి.

మద్రాస్-బి
(211 3 మీ)

ఉ : 6.00 ఎ వరె 7.15 సంగీత మంజరి 7 30 ఎ వరె.

మ : 11.55 మద్రాస్ ఏ వరె 1.00 పాశ్చాత్య సంగీతం.

సా : 5.30 పాశ్చాత్య సంగీతం 6.05 ఎ వరె 6.40 ఎస్. లలిత 7.15 చిత్రగానం 7.30 గీతమాలిక 8.15 మెల్లిసై మెట్టుగల్ 8.45 నిరామ సంగీతం 9.30 పాశ్చాత్య సంగీతం 11.05 ప్రసారసమాప్తి.

** మార్కెట్ ధరలు **

హైదరాబాదు

హైదరాబాద్, మే 19: కె. అయ్యప్పరాం అండ్ కంపెనీ, ఉస్మాన్‌గంజి హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు	—
2. పసి జొన్నలు	—
3. పచ్చ జొన్నలు	—
4. సమలు	110—124
5. కందులు	85—90
6. ఎర్రకందులు (చిన్నవి)	80—82
7. పెసలు	100—105
8. మినుములు	95—100
9. లంకెలు	
10. శనగలు	124.50—126.50
11. ఉలవలు	69—70
12. బెల్లము	48—62
13. పిట్టి	300—395
14. చింతపండు	115—165
15. ఉల్లిగడ్డ	15—23
16. గోధుమలు	135—150
17. ఎర్ర గోధుమలు	120—122
18 మక్క గోధుమలు	120—125
19 కుసుమలు	120—125
20. నువ్వులు	225—235
21. జాతి వలకు చిన్నది.	167—180
22. జాతివలకు పెద్దది	235—245
23. ఆముదాలు	130—142
24. ప్రత్తి గింజలు	70—78
25. పంచదారలు	44—50
26. పెద్ద కందిపప్పు	114—116
27. చిన్న కంది పప్పు	104—105
28. మినపప్పు	125—127
29. పెసరపప్పు	133—136
30. శనగపప్పు	
31. తిరగబడపప్పు	114—117
32. లంకపప్పు	
33 ధనియాలు	265—275
34. జాతికాయ	145—155

వెండి మార్కెట్

హైదరాబాద్ మే 19 . సుమ్ముదాల రామప్పగారి వంద్యయ్య, వెండి బంగారం, కిరుకులు, పిడ్డి యాంబర్ జజార్, హైదరాబాద్, పిన్ నెంబరు 43080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 340—00
2. వెండి 10 గ్రాములు రు. 3—50

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, మే 19: విజయవాడ రిజర్వ్ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు 18—5—66 నాడు అందజేసిన ఉత్పత్తి ధరలు(ఒక క్వింటాల్ 100 కిలో గ్రాములు లేక 220పౌండ్ల తూనము).

ధాన్యం

కిలోలు :	75 కి.	100 కి
విజయవాడ	రు. 5.25	47.00
కాకినాడ	35.25	47.00
చిత్తూరు	—	—
అక్కుళ్లు :		
విజయవాడ	29 25	39 00
తాడేపల్లిగూడెం	—	—
కాకినాడ	29.25	39.00
ఆముదాలవలస	29.25	39.00
నువ్వుకు కాటుకలు		
తాడేపల్లిగూడెం	32.25	43.00
నువ్వులు		
ఆముదాలవలస	32 25	43 0
మొలకొలుకులు		
నెల్లూరు	35.25	47.00

మిలుబియ్యం

బెంబరు	100 కి
విజయవాడ	76.02
కాకినాడ	76.02
అక్కుళ్లు :	
విజయవాడ	63.45
తాడేపల్లిగూడెం	—
కాకినాడ	63.45
ఆముదాలవలస	63.45
నువ్వుకు కాటుకలు :	
తాడేపల్లిగూడెం	—
మొలకొలుకులు చిత్తూరు	—
నువ్వులు : ఆముదాలవలస	69.73
మొలకొలుకులు :	76.02

పేరుశనగ

కాయలు	విజయవాడ పాలవి :	152.17
	కొత్తవి .	136.95
	సంద్యాల	—
	తదోని	165.00
	విజయనగరం	—
పప్పు	విజయవాడ పాలవి :	—
	కొత్తవి :	205.00
	సంద్యాల	—
	తదోని	220.50
	విజయనగరం	—
	మూడ విజయవాడ	452.10
	సంద్యాల	—
	తదోని	442.00
	విజయనగరం	—

ఆవరాలు

గుంటూరు విజయవాడ	76.00
గుంటూరు	78.00
ఆముదాలవలస	—
పిమ్మట విజయవాడ	87.00
గుంటూరు	91.00
ఆముదాలవలస	76.00
పెసలు	93.00
	92.00
గుంటూరు	97.00
ఆముదాలవలస	96 00
శనగలు విజయవాడ	122.22

జొన్నలు

అనంతపురం	తెల్లవి	61.21
సంద్యాల	పచ్చవి	—

బెల్లం

పిండూరుపురం	మొదటిరకం	109.00
	మధ్యరకం	78.00
చిత్తూరు	మొదటిరకం	60.00
	మధ్యరకం	48.00

జీడిపప్పు

పేపరిలేదు	పెద్దరకం	735.27
	పేపరి	690.90
	పగలు	637.00
	ముక్కలు	555.42

మిర్చి

గుంటూరు	జి. 2. బుడమలకాయ	360.00
	జి. 2. పెద్ద 2వగారం	350.00
	జి. 2. పర రకం	—

నెయ్యి

	పలాదు	పేపరి
గుంటూరులో	780.00	790.00

కొబ్బరికాయలు

(నెయ్యంటికి దరలు)	కాకి వి	పేపరి
విజయవాడ :	290.00	225 00
రాజమండ్రి :	250.00	350 00
పాలకొల్లు	—	—

పసుపు

దుగిరాలలో	కొమ్ములు	95.50
	కొమారు	121.00
	గుంపులు	92.25
కడపలో :	కొమ్ములు	105.00
	దుంపలు	90.00

జనపనార

విజయనగరం :	మొదటిరకం	—
	రెండవరకం	—
	మూడవరకం	—
ఆముదాలవలసలో	మొదటిరకం	114 00
	రెండవరకం	107 33
	మూడవరకం	1(6.00

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, మే 19 :

వెండి కిలోగ్రాం	రు. 350—00
వెండి విల్లిరధర 10 గ్రాములు	రు. 3—50

వేరుశనగమూసె

మద్రాసు గిడ్డంగివద్ద విల్లిరగా 100కిలో గ్రాములు రేటు	రు. 450—00

వేరుశెనగ కాయలు

80 కిలోగ్రాములు	రు. 163—00

అముదం

100 కిలోగ్రాములు తిరువత్తూరు	రు. 325—00

కొబ్బరిమూసె

క్విలన్ ఎం. ఎస్.	రు. 80—50
అలెప్	రు. 79—50
రాజా	రు. 79—50

వేరుశనగపిండి

72 కిలోల బస్తా	రు. 43—50

పరిమితంగా దేశరక్షణ నిబంధనలు అమలు: కేంద్రానికి మాత్రమే అధికారం

తక్షణమే ఈ మేరకు సవరణ తెస్తున్నట్టు లోక్‌సభలో నందా ప్రకటన

న్యూఢిల్లీ, మే 18:

సరిహద్దు రాష్ట్రాలలోను, సరిహద్దు ప్రాంతాలలోను తప్ప, మిగతా చోట్ల పరిమిత ప్రయోజనాలకు దేశ రక్షణ నిబంధనలను కేంద్ర ప్రభుత్వం మాత్రమే వినియోగించేందుకు అధికారం కల్పిస్తూ దేశ రక్షణ చట్టాన్ని సవరించేలోగా వెంటనే రక్షణ నిబంధనలను సవరించడం జరుగుతున్నదని కేంద్ర హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు లోక్‌సభలో ప్రకటించారు.

తాము మార్చించబట్టు దేశరక్షణ చట్టం నిబంధనల వినియోగాన్ని పరిమితం చేసినప్పుడు, ఆ మేరకు ప్రాథమిక హక్కులు పునరుద్ధరణ, ఈ హక్కుల కోసం న్యాయస్థానానికి వెళ్లే హక్కు ఏర్పడుతుందని శ్రీ నందా చెప్పారు.

అస్సాం, నాగభూమి, మణిపూర్, త్రిపుర, జమ్ము—కాశ్మీర్ లో తప్ప మిగతా అన్ని రాష్ట్రాలలోను ప్రివెంటివ్ డిటెన్షన్, పత్రికలపై చర్యలకు సంబంధించిన రక్షణ నిబంధనలను తక్షణం కేంద్ర అజమాయిషీలోకి తెస్తున్నట్లు ఆయన చెప్పారు.

దేశరక్షణచట్టం సవరణకు ఉద్దేశించిన బిల్లుపై పక్షాలు వ్యక్తంచేసిన అభిప్రాయాలు అనుగుణంగా తగు మార్పులు చేయనున్నామని అందువల్ల లోక్‌సభ ప్రస్తుత సమావేశంలో ఈ బిల్లు పెట్టడం సాధ్యపడలేదని, ఈ లోగా ఇదివరకు తీసుకున్న నిర్ణయాలు మేరకు రక్షణ నిబంధనలు సవరించడం జరుగుతున్నదని ఆయన వెల్లడించారు.

సదీర్ఘమైన లోక్‌సభ బడ్జెట్ సమావేశం నిరవధికంగా వాయిదాపడడానికి ముందు శ్రీ నందా తన ప్రకటనను చేశారు. అత్యవసర పరిస్థితి రద్దుచేసే విషయంలో ప్రభుత్వం ప్రస్తుతం తీసుకున్న నిర్ణయం చాలా పెద్ద చర్య అని ఆయన అన్నారు.

ప్రభుత్వ నిర్ణయాన్ని వివరించే లాంఛనప్రాయమైన ప్రకటనను దేశీయాంగశాఖ సహాయమంత్రి శ్రీ జైశుక్‌లాల్‌హాథి పార్లమెంటు ఉభయ సభలలోను చదివి వినిపించారు

ప్రభుత్వ నిర్ణయం సంశయాత్మకంగా ఉన్నదని, అత్యవసర పరిస్థితిని కొనసాగించడం పిరికితనంగా ప్రస్తుతపరిస్థితి లేదని లోక్‌సభలో ప్రతిపక్షాలవారు అన్నారు.

రాజ్యసభలో మాత్రం సభ్యులు ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు.

ప్రభుత్వం నేడు తీసుకున్న నిర్ణయం ప్రకారము నిర్దిష్టమైన సరిహద్దు ప్రాంతాలలో మినహా ఇతరచోట్ల భారత రక్షణ చట్టం, నిబంధనల క్రింద అధికారులను వినియోగించుకునే హక్కు ఒక్క కేంద్రప్రభుత్వానికి మాత్రమే ఉంటుంది.

భారత రక్షణ చట్టాన్ని సవరించడానికి పూనుకూ ప్రభుత్వం ప్రస్తుతం తీసుకొంటున్న తాత్కాలిక చర్య ఫలితంగా ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం రక్షణ నిబంధనల క్రింద ఎలాంటి చర్యను తీసుకోదలచినా ముందుగా కేంద్రం అనుమతిని పొందవలసి ఉంటుంది.

రక్షణ నిబంధనల క్రింద తీసుకున్న చర్యను కొనసాగించరాదని రాష్ట్రప్రభుత్వాలను ఆదేశించే అధికారంకూడా కేంద్రప్రభుత్వానికి లభిస్తుంది. ఏదైనా చర్యను కొనసాగించాలనుకున్న పక్షంలో కేంద్రమే తదనుగుణమైన ఆదేశాలను ఇస్తుంది.

ప్రాథమిక హక్కుల విషయంలోను, ముందు జాగ్రత్త కోసం వ్యక్తులను నిర్బంధించడంలోను అత్యంతకఠినప్రమాణాలను విధించడంలోను, సెన్సార్ చేయడంలోను భవిష్యత్తులో రక్షణ నిబంధనలను అస్సాం, నాగభూమి, మణిపూర్, త్రిపుర, జమ్ము కాశ్మీర్‌లుమినహా మిగిలిన రాష్ట్రాలలో అమలుజరిపే హక్కు ఒక్క కేంద్రప్రభుత్వానికే మాత్రమే ఉంటుంది.

ప్రభుత్వం కొత్త నిర్ణయం ఫలితంగా ప్రాథమిక హక్కుల పునరుద్ధరణ జరుగుతుందని దేశీయాంగమంత్రి తెలిపారు.

వివిధ పక్షాల నాయకులు ఇటీవల చేసిన సూచనలను పురస్కరించుకొని రక్షణ చట్ట సవరణ ముసాయిదా బిల్లును పున: పరిశీలించడం జరుగుతున్నదని ఆయన చెప్పారు. అందుచేత ఆ బిల్లును ప్రవేశపెట్టడం సాధ్యపడలేదన్నారు.

సి ఎస్ పి గ్రూపు నాయకుడు శ్రీ ఎస్. ఎస్ ద్వివేది మాట్లాడుతూ, దేశంలోని కొన్ని ప్రాంతాలలో మాత్రమే అత్యవసర పరిస్థితిని అమలుపరచడంకోసం రాజ్యాంగాన్ని సవరించాలని కోరారు.

స్వతంత్ర పక్షం నాయకుడు శ్రీ ఎస్ జి సర్దార్, కమ్యూనిస్టు పక్షం నాయకుడు శ్రీ హెచ్ ఎన్. ముఖర్జీ అత్యవసర పరిస్థితిని పూర్తిగా రద్దుచేయాలన్నారు.

మహాచర్లలో కళాశాల స్థాపనకు తోడ్పాటు

ప్రభుత్వం ఆలోచిస్తుందని ముఖ్యమంత్రి హామీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 18: మాచెర్లలో ఒక ఆర్ట్స్ కాలేజీని స్థాపించే విషయమై ప్రభుత్వం సానుభూతితో ఆలోచిస్తుందని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి హామీ ఇచ్చినట్లు శ్రీ కొత్తా ఆదినారాయణ ఇవాళ ఒక ప్రకటనలో తెలుపుతున్నారు.

శ్రీ కొత్తా ఆదినారాయణ, మాచర్ల పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ తాళకంటి నాగిరెడ్డి, శ్రీ కొత్తమాసు వెంకటేశ్వర్లు (ఎం.ఎల్.ఏ.) ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని ఇవాళ కలుసుకుని ఈ కళాశాల స్థాపనకు ప్రజలు రు. 3 లక్షలు విరాళం పోగుచేశారని, ఇది వెనుకబడిన ప్రాంతం కనుక ప్రభుత్వంవారు కొంత సహాయం చేసి కళాశాల స్థాపనకు తోడ్పడాలని విన్నవించారు.

రాష్ట్రంలో యూనివర్శిటీలకు కొత్తవైస్-ఛాన్సలర్లు

శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

హైదరాబాద్, మే 18: రాష్ట్రంలోని ఆంధ్ర, ఉస్మానియా, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలకు కొత్త ఉపాధ్యక్షులను వచ్చే విద్యాసంవత్సరం ఆరంభంనాటికి నియమించడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు సూచించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఉస్మానియా విశ్వవిద్యాలయ సవరణచట్టాలు అమలుపరించినతరువాత ఈ చట్టాలు అమలులోకి వచ్చిన 90 రోజులలోపల కొత్త ఉపాధ్యక్షులను నియమించవలసివున్నదన్నారు.

రెండురోజులక్రితం ఈ విశ్వవిద్యాలయాల సవరణచట్టాలు గవర్నర్ ఆమోదాన్ని పొందిన తరువాత, గెజెట్‌లో ప్రభుత్వం ప్రకటన చేసి వెంటనే ఇది అమలులోకి రాగలదని ఆయన తెలిపారు.

శాశ్వత క్షామ నివారణకు బ్రహ్మానందరెడ్డి పథకం

నాల్గవ పంచవర్ష ప్రణాళికలో రూ 200 కోట్లు కేటాయించాలని సూచన

హైదరాబాద్, మే 18: దేశంలో వివిధ ప్రాంతాలలో శాశ్వత క్షామనివారణ చర్యలు చేపట్టడానికి నాల్గవ పంచవర్ష ప్రణాళికలో కనీసం 200 కోట్ల రూపాయలు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడు సూచించారు.

తరచు దుర్భిక్షానికి గురిఅయ్యే ప్రాంతాలకు ఒక సమగ్ర పథకం రూపొందించి అమలుజరపవలసియున్నదని, ఈ ఏడాది దేశంలో ఏర్పడిన క్షామపరిస్థితి వచ్చే వాలుగైదేండ్లలో తిరిగి ఏర్పడితే దాని వెరుగొక్కడం దుర్లభం కాగలదని శ్రీ బ్రహ్మానందరెడ్డి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పేర్కొన్నారు.

జాతీయాభివృద్ధిమండలి వచ్చే సమావేశంలో ఈ వ్యవహారం గురించి చర్చించడానికి తాను సంకల్పించినట్లు శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరించారు. ఈ సందర్భంలో తనకు మైసూర్, మహారాష్ట్ర ముఖ్యమంత్రుల మద్దతు లభించగలదని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు.

మైసూర్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లలోని క్షామప్రాంతాలకు కలసి ఒక సమగ్ర పథకం అమలు చేయాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు.

రాష్ట్ర కాంగ్రెసు మహాసభలు

ఆహ్వాన సంఘంవారి ఏర్పాటు

విజయవాడ, మే 19. కాకినాడలో 27 వ తారీఖున జరుగబోయే రాష్ట్ర కాంగ్రెసు మహాసభల సందర్భంలో 25 వ తారీఖునుండి పామర్రుకోట అహ్వాన సంఘ కార్యాలయం నెల్లూరుపేటలో ఏర్పాటుచేయబడుతుంది

రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలనుండి బస్సులు బయలుదేరి 26 వ తారీఖు ఉదయానికి నేరుగా మహాసభాస్థలికి చేరతాయి ఈ సభాస్థలికి 'లాల్‌బహదూర్' నగర్ అని నామకరణం చేశారు. సుమారు 1000 మంది ప్రతినిధులు హాజరవుతారని భావించబడుతోంది.

శాసనసభా కాంగ్రెస్‌పార్టీ చీఫ్ విప్ శ్రీ మల్లురాజు మొన్న ఉదయం యిక్కడ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ మహాసభ నిర్వహణ కార్యక్రమాన్ని వివరించారు

27 వ తారీఖు ఉదయం మద్రాసు మెయిల్‌లో కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ సామర్లకోటకు వచ్చి కారులో లాల్ బహద్దూర్ నగర్ చేరతారు మహాసభను శ్రీ కామరాజ ప్రారంభిస్తారు. శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షత వహిస్తారు

27 వ తారీఖు పండిత నెహ్రూ వర్ధంతి కూడా కావటంతో ఉదయం 8 గంటల నుండి 9 గంటలవరకు ప్రతినిధులందరు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు ఆ రోజు సాయంత్రం 4 గంటలనుండి 6 గంటలవరకుజరిగే పూరేగింపులో ఒక జీపులో పండితనెహ్రూ నిలువెత్తు చిత్రపటాన్ని పూరేగిస్తారు

పూరేగింపు జగన్నాధపురంనుండి బయలుదేరి లాల్‌బహదూర్‌నగర్ చేరుతుంది

27 వ తేది ఉదయం 9 30 గంటలకు పంచాయతీరాజ నవీకరణం జరుగుతుంది ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పి తిమ్మారెడ్డి ఉదయం 9 గంటలకు జాతీయ పతాకావిష్కరణ చేస్తారు. కేంద్ర ఆహార శాఖామంత్రి శ్రీ పి సుబ్రహ్మణ్యం ప్రారంభోత్సవం చేస్తారు.

పంచాయతీరాజశాఖామంత్రి డా. ఎం ఎల్ లక్ష్మీనరసయ్య ఈ సందర్భంలో ప్రసంగించే ప్రత్యేక ప్రచురణను ఆవిష్కరిస్తారు ఈ ప్రత్యేక ప్రచురణ కాపీలు 25000 ప్రచురింపబడుతాయి

సాయంత్రం 5 30 గంటలకు ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం స్టీయరింగ్ కమిటీగా వ్యవహరిస్తుంది. సాయంత్రం 6 గంటలనుండి 9 30 గంటలవరకు విషయ నిర్ణయ సభ జరుగుతుంది

ఈ సందర్భంలో ప్రకటించే ప్రత్యేక సంచిక సావనీర్‌ను శ్రీ నిజలింగప్ప ఆవిష్కరిస్తారు

28 వ తారీఖు ఉదయం 9 30 గంటలకు జిల్లా కాంగ్రెసు అధ్యక్ష కార్యదర్శులు జిల్లా పరిషత్ అధ్యక్షులు, రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గ సభ్యుల సమక్షయ సమావేశం జరుగుతుంది ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి తిమ్మారెడ్డి అధ్యక్షత వహిస్తారు. శ్రీ ఆతుల్యఘోష్ ప్రారంభపరచేస్తారు

ఈ మహాసభలకు హాజరయే ప్రతినిధులకు ఉచిత భోజన నివాస సౌకర్యం, సామర్లకోటనుండిలానుపోను ఉచిత రవాణా సౌకర్యం ఏర్పాటు చేస్తున్నారు

పత్రికాప్రతినిధులకు టెలిఫోన్, టెలిగ్రాఫ్ సౌకర్యాలు చేస్తున్నారు.

గోదావరిలో మునిగి యిద్దరి మృతి

రాజమండ్రి, మే 18: రాజమండ్రిలో రంపపు కర్మాగారం వద్ద గోదావరి నదిలో స్నానం చేస్తుండగా నిన్న 18 సంవత్సరాల వయస్సుగల శ్రీమతి బల్లంకి వెంకటేశ్వరి ఆమె మరది రాజవెంకటరావు (14 సం) నీటిలో మునిగిపోయి మరణించారు.

ధవళేశ్వరం పోలీసులు దర్యాప్తు చేశారు. (స్వ. వి.)

లోక్‌సభ వాయిదా

న్యూఢిల్లీ, మే 18. బడ్జెట్ సమావేశాంతరం లోక్‌సభ నేడు నిరవధికంగా వాయిదా పడింది వర్షాకాలపు సమావేశాలను ప్రస్తుత లోక్‌సభకు ఇదే చివరి సమావేశమని చెప్పారు సభ వర్షాకాల సమావేశాలు జూలై ఆఖరివారంలో ప్రారంభం కావచ్చునని తెలుస్తున్నది.

న్యూఢిల్లీ, మే 18: ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి రేపు ఉదయం ఇక్కడ జరిపే పత్రికా గోష్ఠిని ఆకాశవాణి రేపు రాత్రి 9 30 గంటలకు ప్రసారం చేస్తుంది

రాజధానికి బియ్యం దొంగరవాణా

ఇద్దరు వ్యక్తుల అరెస్టు: 15 బస్తాల పట్టివేత

హైదరాబాద్, మే 17: పౌరసరఫరాశాఖకు చెందిన ప్రత్యేక పరిశోధనా విభాగం సిబ్బంది రాజధానికి దొంగరవాణా అరికట్టడానికి దాడి జరిపి 15 బియ్యపు బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. బొలారం వాసులైన ఇద్దరు వ్యక్తులను అరెస్టుచేశారు.

ఈ సిబ్బంది రాజధానికి వచ్చే అన్ని మార్గాలను తనిఖీ చేశారు మేడిపల్లి నుంచి రెండు బండ్లపై రాజధానికి 15 బియ్యం బస్తాలు దొంగరవాణా జరుగుతూ ఉంటే పట్టుకోటం జరిగినట్లు తెలియజేయబడినది. డి ఎస్ పి. శ్రీ జి రామారెడ్డి పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ శ్రీ పద్మారావు, శ్రీ భాసిక్‌ఖాన్‌లు ఈ దాడిని నిర్వహించారు

శ్రీ గురుమూర్తి

హైదరాబాద్, మే 17. కార్మిక రవాణా శాఖామంత్రి శ్రీ బి వి గురుమూర్తి 20వ తేదీన విమానంలో బొంబాయి వెడతారు.

24 వ తేదీకి రాజధానికి తిరిగి చేరుకుంటారు.

పంచాయతీరాజ్ పట్ల ప్రభుత్వం అలక్ష్యం

—జయప్రకాశ్ విమర్శ

న్యూఢిల్లీ, మే 18: రాజ్యాంగంలో పేర్కొనబడిన పంచాయితీ రాజ్య వ్యవస్థలను, కేంద్ర నాయకులు, పెక్కు రాష్ట్రాల ముఖ్య మంత్రులు అలక్ష్యం చేస్తున్నారని, శ్రీ జయప్రకాశ్ నారాయణ నేడిక్కడ విమర్శించారు.

అఖిల భారత పంచాయతీ మండలి సమావేశంలో అధ్యక్షోపన్యాసం చేస్తూ, లాల్‌బహదూర్‌శాస్త్రి మరణానంతరం నాయకత్వంలో వచ్చిన మార్పు వల్ల, పంచాయతీ రాజ్య వ్యవస్థపట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిలో 'స్పష్టమైన మార్పు' గోచరిస్తున్నదని ఆయన అన్నారు.

కీర్తిశేషులైన శ్రీ నెహ్రూతోనూ, ఆయన కుమార్తె శ్రీమతి ఇందిరాగాంధితోనూ అత్యంత సన్నిహిత సంబంధం కలిగిన శ్రీ కామరాజ వంటి వ్యక్తి పంచాయతీ రాజ్య వ్యవస్థ ప్రాముఖ్యం తగ్గిపోనిస్తారని తాను అనుకోనలేదని, కాని జరుగుతున్నది మాత్రం అదేనని ఆయన చెప్పారు.

పంచాయతీ రాజ్య శిక్షణా కేంద్రాలను ఏర్పాటుకు గాను కేటాయించబడిన ఖర్చులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన తగ్గింపు కొన్ని రాష్ట్రాలలో ఈ కేంద్రాల రద్దు, ప్రస్తావిస్తూ, ప్రజలకు, గ్రామీణ పరిశ్రమలకు, రాజకీయాధికార వికేంద్రీకరణకు ప్రాధాన్యం కలిగిన గల వాతావరణాన్ని ప్రభుత్వమే సృష్టిస్తున్నట్లు తెలియ జేస్తున్నదని శ్రీ జయప్రకాశ్ విమర్శించారు.

పార్లమెంటరీ కార్య కలాపాల విషయంలో పార్లమెంటు సభ్యులకు శిక్షణ ఇవ్వటం అవసరమని భావించటం జరిగిందని, ప్రభుత్వ సహకారంతో పంచాయతీ రాజ్య శిక్షణా సంస్థల ఏర్పాటు అంతకన్నా అవసరమని, ఆయన అన్నారు.

సర్వే విషయంలో సమాచారం, విజ్ఞానం ప్రజల అవసరాలు, పథక రచనల పరిజ్ఞానం మొదలైన వాటిలో అవధికార సిబ్బందికి శిక్షణ ఇవ్వటం ద్వారా పంచాయతీ రాజ్య సంస్థలను అభివృద్ధి చేయటంలో రాష్ట్ర ప్రభుత్వాలు అంతగా ఆసక్తి చూపటం లేదని ఆయన విచారం ప్రకటించారు.

పాలకొల్లులో బియ్యపు మిల్లుల మూసివేత

(స్వకీయ విలేఖరి)

పాలకొల్లు, మే 17: పశ్చిమ గోదావరి జిల్లా రైసు మిల్లర్ల సంఘం ఆమోదించిన తీర్మానమునకు అనుగుణంగా నిన్న పాలకొల్లు, ఉల్లంపర్రు, జిన్నూరులలోని మొత్తం 10 బియ్యపు మిల్లులను మూసి వేశారు మార్కెటుకు వచ్చిన ధాన్యం కూడా ఎవ్వరూ కొనలేదు

భీమవరంలో బియ్యపు మిల్లుల మూసివేత

ప్రభుత్వ వైఖరికి నిరసనగా

భీమవరం, మే 18. ధాన్యం కొనుగోలు పన్ను ఏప్రిల్ 15 తేదీనుగాయితు 3 శాతం నుంచి 5 శాతం పెంచి, దానికి అనుగుణంగా బియ్యం ధరను పెంచవలసుకు, ఆహార సంస్థకు బియ్యం సప్లయి చేయటానికి ఉపయోగించే గూనే సంచులకు మార్కెటులో లభించే ధరకన్నా తక్కువ లువ్వటం, ఆహార సంస్థకు లోగడ సప్లయిచేయబడిన బియ్యాలకు సంబంధించిన అమ్మకం పన్నును యింతవరకు యివ్వవలసుకు ప్రభుత్వ వైఖరికి నిరసన తెలియ జేస్తూ, భీమవరం రైస్ మిల్లర్లు అసోసియేషను 16వ తేదీ జరిగిన సమావేశంలో ఆమోదించిన తీర్మానం ప్రకారం ఆ రోజు భీమవరంలోని అన్ని బియ్యపు మిల్లులను మూసి వేశారు.

ప్రభుత్వము, ఆహార సంస్థ రైసు మిల్లరులు ఎదుర్కొంటున్న కష్టాలను నివారించాలని కూడా సమావేశంలో అభ్యర్థించారు

మార్కాపురం సమీపంలో 2 అగ్నిప్రమాదాలు

మార్కాపురం, మే. 18. మొన్న రాత్రి మార్కాపురం రైల్వే స్టేషను సమీపంలో వున్న రాయవరంలోని క్రైస్తవ పాకలలో 40 యిండ్లు అన్నికి ఆహుతి అయినవి పేదకార్మికులు నిరాశ్రయులైనారు. సుమారు రు.30,000లు పైగా నష్టం జరిగింది ఇచ్చటికి సుమారు 9 మైళ్లలో వున్న గజ్జలకొండ గ్రామంలోని పరిషత్‌ఉన్నత పాఠశాలకు చెందిన పూరిపాకలు 13 వ తేదీ అర్ధరాత్రివేళ తగులబడి పోయినవి

పాఠశాలకు చెందిన సామగ్రి నష్టం అవకుండా స్థానిక ప్రజలు కాపాడగల్గారు

విజయనగరంలో డాక్టర్ సంజీవరావు మృతి

విజయనగరం, మే 17. విజయనగరం పురపాలక సంఘం మాజీ అధ్యక్షులు, ప్రసిద్ధ వైద్యులు కాంగ్రెసువాది అయిన డాక్టరు బి. వి. సంజీవరావు నిన్న మధ్యాహ్నం మృతి చెందారు. వారి వయస్సు 71

వీరు సహకార రంగంలో విలువైన సేవ చేశారు. ప్రస్తుతం స్థానిక కో—ఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షులుగాను, కో—ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుడైరెక్టరుగాను వుంటున్నారు కాంగ్రెసువాదిగా అనేక రంగాలలో పని చేశారు. వీరి మరణవార్త తెలియగానే స్థానిక వాసులు వారి నివాసమునకు వెళ్లి తమ సంతాపమును తెలియచేశారు.

డాక్టరు సంజీవరావుకు సంతానం లేదు (స్వ వి)



మీ ధనమును

పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో

కాపాడబడును, రక్షించబడును, భద్రముగా వుండును

PR 852 /Tel

మేలిరకం "డస్ట్" టీలలో సాటిలేనిది

లిప్టన్స్

హిమాలయన్ గోల్డెన్ డస్ట్ టీ

ఈ టీతో మీరు కమ్మని, చిక్కని బంగారు ఛాయగల టీ కప్పుల పెంబడి కప్పులు అతి త్వరలో తయారుచేయగలుగుదురు. ఈ పానీయమును మీరే త్రాగి చూడండి. మీ అతిథులకుకూడా యివ్వండి. మీరు కప్పుక సంతోషముతో వికసిస్తారు. అవును- మీ ఆనందభరితుడు అతిథులుకూడానూ. లిప్టన్స్ హిమాలయన్ గోల్డెన్ డస్ట్ టీ మేలిరకం. టీలలో నిజంగా అద్వితీయమైనది.

LIPTON

లిప్టన్స్ అంటే రుచి టీ

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసు నామ సం వైశాఖ బ అమావాస్య 1966 సం. మే 20- శుక్రవారం శ. సం. అమావాస్య: వ. 3 12, కృత్తిక - తా 11.17, వర్జ్యం వ. 11.7 మొదలు 12 44 వరకు.

1966 సం. మే 21 శనివారం శ. పాడ్యమి: వ. 2 30, తా 11.9, వర్జ్యం: వ. 3 11 మొదలు 4 47 వరకు. తె 4 38 మొదలు

ఆంధ్రపత్రిక

ఉపకారము తెలియచేయుచు
ఉపకారి యత్రేయము తవ మనుబంధుపకారు డా
పొరులకు పని చేయకునికి
పొరయఱుమ్రు పరమ ధర్మపతములెల్లన్.
(పంపారతము)

శ్రీ విశ్వావసు నామ సం వైశాఖ బ అమావాస్య శుక్రవారం

వస్తున్న ఎన్నికలు: కాంగ్రెసు పార్టీ

—:o:—

ఎన్నికలు వస్తున్న కొద్దీ కాంగ్రెసుపార్టీలో లుకలుకలు ఎక్కువ అవుతున్నాయి ఇంత వరకు నిద్రపోతూవున్న రాష్ట్ర కాంగ్రెసు సంఘాలు హఠాత్తుగా మేల్కొని తాము ఏమో హాలా ప్రభావశాలైనట్లు సుంకుడుకు వస్తున్నాయి ఈ పద్ధతి ఏదో ఒక రాష్ట్రానికి గాక, దాదాపు దేశంలోని అన్ని రాష్ట్రాలలో వ్యాపించిఉంది బెంగాల్‌లో తిరుగుబాటు కాంగ్రెసు వర్గం "బ్లేక్ కాంగ్రెసు" పేరుతో ఒక పార్టీనే నెలకొల్పింది. కేరళలో ఇటువంటిపార్టీ పూర్వమే ఏర్పడి తింది. ఒరిస్సా మొదలైన రాష్ట్రాలలో కూడా ఇటువంటి లుకలుకలు ప్రవర్తిల్లుతున్నాయి. ఇందుకు కారణం ఏమిటో కాంగ్రెసు వాయకులు ఆలోచిస్తున్నట్లు కనిపించదు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ వార్షిక సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ శ్రీమతి ఇందిరాగాంధీ కాంగ్రెసులో ఐకమత్యము, క్రమశిక్షణల ఆవశ్యకతను గురించి మాట్లాడారు ఈ రెండూ ఉంటే అది కాంగ్రెసు కాదన్న పరిస్థితి దేశంలో ఎప్పుడో ఏర్పడిపోయి ఉంది.

కాంగ్రెసులో ఈ పరిస్థితికి కారణం ఎవరు అని ఆలోచించి చూస్తే, శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ పేరే మనస్సు నకు వస్తుంది. కాంగ్రెసు కు స్వప్రయోజనం కోసం అయిన ఏమి చేసినా చేశారు కామరాజ్ పథకం పేర కొందరిని పదవులలోంచి క్రిందకు దింపి ఆ పథకాన్ని సరిగ్గా అమలు జరిపించక ప్రతి రాష్ట్రంలోను కాంగ్రెసులో లుకలుకలు అధికం అయ్యేట్లు చేశారు ఇప్పుడు దేశం ప్రభుత్వరంగంలో శ్రీ నెహ్రూ తెచ్చిపెట్టిన అనేక సమస్యలతో ఎట్లా బాధ పడుతున్నదో, కాంగ్రెసుకూడా అయన తెచ్చిపెట్టిన సమస్యలతో అదే విధంగా బాధపడుతున్నది.

ఇప్పుడు తిరిగి ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయి 18 సంవత్సరాల కాంగ్రెసు ఏలుబడికి కాంగ్రెసు వారే విమర్శిస్తున్నారు శ్రీమతి గాంధీ మాటల్లో చెప్పాలంటే "కాంగ్రెసు సభ్యులు నోరుపారవేసుకోవడం ఎక్కువగా జరుగుతున్నది కాంగ్రెసును విమర్శించేందుకు ప్రతిపక్ష సభ్యులు వాడే మాటలు కాంగ్రెసు సభ్యులు సృష్టించినటు వంటివే" ఇది ఇప్పటిపరిస్థితిలందువల్ల శ్రీమతి గాంధీ కాంగ్రెసును ఒక్కపర్చాలన్న అభిప్రాయాన్ని ప్రదర్శిస్తూ పార్టీ పదవు ప్రతిపాదనలను చెడగొట్టేటువంటి విమర్శలకు పూనుకోదలచినవారు పార్టీ నుంచి బయటికి పోవడం మంచి పని అన్నారు అటువంటివారిని పార్టీ నాయకత్వమే బయటికి పంపాలి అట్లా చెయ్యలేక పోవడం, అవకాశవాదాన్ని అనుసరిస్తూ ఇతర పార్టీలకూ, వర్గాలకు చెందినవారిని పార్టీలో చేర్చుకోనడంవలన కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెసు సిద్ధాంతాలు కూడా న్యూనస్థితిని పడుతున్నాయి

కాంగ్రెసు పార్టీలో ఈ ఒక్క లోపమే గాక ఇంకా ఇతరమైన లోపాలు కూడా కనిపిస్తున్నాయి. ఈ లోపాలలో ముఖ్యమైంది పెత్తందారీతనం. కాంగ్రెసులో అనేక రకాలైన అంతర్వివాదాలకు ఈ పెత్తందారీతనం కారణం అవుతున్నది ఇటీవల పరంజిపూర్‌లో మాట్లాడుతూ శ్రీ హరిక్రిష్ణ మిహతా ఈ పెత్తందారీతనాన్ని తీవ్రంగా విమర్శించారు తమ మాటవింటే సరే. లేకపోతే అవతలివారిమీద కత్తికట్టడంగా ఈ పెత్తందారీతనం రూపుదాలుస్తున్నది ఇప్పుడు ఎన్నికలు దగ్గరకు వస్తున్నకొద్దీ ఈ పెత్తందారులు తమ రాజకీయాలను అధికం చేస్తున్నారు. ఇందు వల్ల కూడా పార్టీలో ఐకమత్యం మెసలుతున్నది. క్రమశిక్షణ లోపిస్తున్నది నిన్నటి వరకు కలిసి పనిచేసినవారు, ఇవ్వాళ ఈ పెత్తందారీతనపు ఒత్తిడులకు గురి అయి ఎడముఖం పెడముఖంగా ఉండటం జరుగుతున్నది కొన్ని కొన్ని సందర్భాలలో ఒకరిని ఒకరు బహిరంగంగా విమర్శించుకోనడం జరుగుతున్నది వచ్చే ఎన్నికలలో తమ ఈ పెత్తందారీతనం ఏ విధంగానూ బాధితం కారాదని వీరిలోలోపలలయిపట్లు తోస్తుంది ఇప్పుడు శ్రీమతి గాంధీ కాంగ్రెసుకు ఐకమత్యాన్ని, క్రమశిక్షణను తెచ్చిపెట్టాలి అంటే పెత్తందారీ పద్ధతులను అదుపులో పెట్టాలి

ఇందుకు ముఖ్యంగా జరగవలసిన పనులు కొన్ని ఉన్నాయి. కాంగ్రెసు సిద్ధాంతాల పేరు చెప్పుతూ ఆయా ఇతర పార్టీల వారిని కాంగ్రెసులో చేర్చుకోనడం మానుకోవాలి వచ్చే ఎన్నికలకు అభ్యర్థులను నిర్ణయించే సందర్భంలో కాంగ్రెసులోని పెత్తందార్ల ఇటలు సాగనీయరాదు అట్లా సాగనిచ్చే పక్షంలో కేంద్రం బలహీనమై కాంగ్రెసు సంస్థ దేశము కూడా దెబ్బతిని పోతాయి శ్రీ శాస్త్రి అనంతరం పార్టీ నాయకుని నిర్ణయి సందర్భంలో ఈ పెత్తందార్లు చిచ్చులపిడిగా వ్యవహరించారు కేంద్రం అధికారాన్ని బలహీనపరచడానికి పాదులు పెట్టారు వచ్చే ఎన్నికలవాటికి ఆ పాదులు పెరిగి పెద్దవై దేశం అంతా అల్లుకోకుండా మానివలసిన బాధ తే కాంగ్రెసు కేంద్ర నాయకత్వంపై ఉంది

శ్రీ నెహ్రూ అనంతరం కాంగ్రెసు తన పూర్వ ప్రతిష్ఠను కోల్పోయినట్లు కొందరు భావిస్తున్నారు ఆ మాట నిజం కాదు ఇప్పుడు కాంగ్రెసు పూర్వం నుండి జరుగుతున్న చరిత్ర యొక్క ప్రతిస్రవంతి గాక

"విముక్తి పోరాటం: దురాక్రమణకు మరో పేరు-1

